జక్రాన్‌పల్లి ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై మాకు ప్రతిపాదన రాలేదు..

ఎంపీ అర్వింద్ ప్రశ్నకు బదులిచ్చిన కేంద్రమంత్రి

వినాయక్‌నగర్, డిసెంబర్ 6: జక్రాన్‌పల్లిలో ఏర్పాటు చేయనున్న ఎయిర్‌పోర్టుపై జిల్లా ఎంపీ ధర్మపురి అర్వింద్ గురువారం లోక్‌సభలో ప్రశ్నించగా.. తమకు ఎలాటి ప్రతిపాదనా రాలేదని కేంద్ర సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ సమాధానమిచ్చారు. ఈ విషయాన్ని ఎంపీ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా విమానాశ్రయాల నిర్మాణానికి ఆరు చోట్ల ప్రీ ఎలిజిబిలిటీ అధ్యయనం నిర్వహించిందని, ఇందులో నిజామాబాద్ జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి సాంకేతికంగా వీలున్నట్లు గుర్తించిందని తెలిపారు. ఇదే అంశం పై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ అయినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు తొర్లికొండ విద్యార్థులు

జక్రాన్‌పల్లి, డిసెంబర్ 6 : రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 సాఫ్ట్‌బాల్ పోటీలకు మండలంలోని తొర్లికొండ పాఠశాలకు చెందిన విద్యార్థులు నిత్యశ్రీ, సరిత, పవన్, జగిత్యాల్‌లో ఈ నెల 9,10వ తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు సంధ్య ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు గంగామోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7 నుంచి 9 వరకు ఆర్మూర్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అండర్-17 సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం, ఎంఈవో శ్రీనివాస్, టీచర్లు శుక్రవారం అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో

సెమీ ఆటోమెటిక్ మీటర్ టెస్ట్ బెంచ్ ప్రారంభం

కంఠేశ్వర్, డిసెంబర్ 6 : జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెమి ఆటోమెటిక్ మీటర్ టెస్ట్ బెంచ్‌ను చీఫ్ ఇంజినీర్ ఆపరేషన్ వరంగల్ అశోక్ శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. రూ. 37 లక్షలు వెచ్చించి టెస్ట్ బెంచ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్‌టీ మీటర్స్ సింగిల్ ఫేస్, త్రీ ఫేస్, సిటీ మీటర్, హెచ్‌టీ మీటర్స్ అన్ని కూడా ఈ టెస్ట్ బెంచ్‌పై అత్యంత ప్రామాణికంగా టెస్టింగ్ చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది రవీందర్, రమేశ్, వెంకటరమణ, ఉత్తమ్, ముక్తార్, నీలిమ, మౌనికరెడ్డి, వరప్రసాద్, నటరాజ్, రాజశేఖర్, దుర్గాప్రసాద్, నవీన్‌రెడ్డి, భాస్కర్, ప్రసాద్, అహ్మత్ పాల్గొన్నారు.

మీటర్ టెస్ట్ బెంచ్‌ను ప్రారంభిస్తున్న సీఈ

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ఖలీల్‌వాడి (మోపాల్), డిసెంబర్ 6: మోపాల్ మండలంలోని బోర్గాం (పీ) గ్రామంలో కామర్స్ నవీన్‌కు చెందిన ఇల్లు శుక్రవారం షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ. 9లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించినట్లు నవీన్ తెలిపారు. కుటుంబీకులు బంధువుల శుభకార్యానికి వెళ్లి తిరిగి వచ్చే సరికి ఇల్లు మొత్తం కాలిపోయింది. బంగారం, బట్టలు, బియ్యం పూర్తిగా కాలిబూడిదయ్యాయి. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబీకులు కోరారు.

ఓటరు జాబితా సవరణలో మార్గదర్శకాలు పాటించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

కంఠేశ్వర్/ బోధన్, డిసెంబర్ 6 : ఓటరు జాబితా సవరణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు మార్గదర్శకాలు పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన కలెక్టర్ రాజీవ్‌గాంధీతో కలిసి నగరంలోని ఆర్డీవో ఆఫీస్‌తో పాటు బోధన్ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో కొనసాగుతున్న ఈఆర్‌వో ఆఫీస్‌లను శుక్రవారం సందర్శించారు. నోటీసు బోర్డులపై అతికించిన ముసాయిదా ఓటరు జాబితాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు చిరునామాల మార్పు, పేర్ల తొలగింపు తదితర వాటికి సంబంధించిన దరఖాస్తుల పరిష్కారంలో మార్గదర్శకాలు పాటించారా లేదా అని రికార్డులను పరిశీలించి నిర్ధారణ చేసుకున్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఈఆర్‌వోలకు కీలక సూచనలు చేశారు. అనంతరం వినాయక్‌నగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను సందర్శించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బీయూలు, సీయూలు, వీవీ ప్యాట్ల భద్రత ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన జరిపారు. అర్బన్, రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ సహాయ రిటర్నింగ్ అధికారులతో సీఈవో సమీక్ష నిర్వహించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అమలులో జిల్లా యంత్రాంగం పని తీరు అభినందనీయమని పేర్కొన్నారు.

ఈవీఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

సారంగాపూర్, డిసెంబర్ 6 : నగరంలోని గూపన్‌పల్లిలో ఉన్న క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్, మోపాల్, డిచ్‌పల్లి మండలాలకు చెందిన 200 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. కార్పొరేట్ దవాఖానల్లో చికిత్స పొందిన బాధితులకు కూడా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. సొంత స్థలం ఉండి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్‌నాయక్, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లయ్య, కౌలాస్ మోహన్, కొర్వ గంగాధర్, క్యాతం హన్మాండ్లు, అమృతాపూర్ గంగాధర్ పాల్గొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వీఆర్‌ఏలు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు.

కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతి

డిచ్‌పల్లి, డిసెంబర్ 6 : వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ వడ్డెర సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నిజామాబాద్ వడ్డెర సంఘం నాయకులు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. వడ్డెర సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దండుగుల సాయిలు, నాయకులు ఉన్నారు.

మోపాల్ ఎస్సైపై ఇన్‌చార్జి సీపీకి ఫిర్యాదు

ఖలీల్‌వాడి, డిసెంబర్ 6: మోపాల్ ఎస్సై మండలంలోని సిర్‌పూర్ గ్రామానికి చెందిన బొర్డ గంగరాం ఇన్‌చార్జి సీపీకి శుక్రవారం ఫిర్యాదు చేశాడు. మూడు నెలల క్రితం భూమి విషయమై మూడు నెలల క్రితం ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, దీంతో తనపై దాడి జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలు శిక్ష

వినాయక్‌నగర్,డిసెంబర్ 6: జిల్లా కేంద్రంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ముగ్గురికి కోర్టు జైలుశిక్ష విధించినట్లు ట్రాఫిక్ సీఐ ప్రసాద్ తెలిపారు. హైదరాబాద్ రోడ్డు, బస్టాండ్ ప్రాంతంలో చేపట్టిన తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడిపిస్తున్న ముగ్గురిపై కేసులు నమోదు చేసి శుక్రవారం కోర్టులో హాజరుపర్చినట్లు పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన రాథోడ్ మోతీలాల్ కు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అహ్మద్ మొయిద్దిన్ వారం రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పువెలువరించారని తెలిపారు. అతడితోపాటు మహారాష్ట్రలోని భోకర్ రైఖోడ్‌కు చెందిన జి.అనిల్, వినాయక్‌నగర్‌కు చెందిన పిల్లి సాగర్‌కు ఒక్కొకరికి మూడు రోజుల చొప్పున జైలు శిక్ష విధించారని పేర్కొన్నారు.

ఉత్తమ సేవలందించిన హోంగార్డులకు సన్మానం

ప్రశంసాపత్రాలతో హోంగార్డ్స్

వినాయక్‌నగర్,డిసెంబర్ 6: నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్‌లోని హోంగార్డ్స్ విభాగంలో ఉత్తమ సేవలందించిన వారిని శుక్రవారం సన్మానించి, ప్రశంసాపత్రాలు అందజేశారు. హోంగార్డ్స్ సంస్థ 75వ రైజింగ్ గే సందర్భంగా సీపీ కార్యాలయంలో అదనపు డీసీపీ కోటేశ్వరరావు చేతుల మీదుగా ఏసీపీ ఆఫీస్, ట్రాఫిక్, మూడోటౌన్, బోధన్ రూరల్, ఆర్మూర్ ఠాణాలో విధులు నిర్వర్తిస్తున్న ఐదుగురు హోంగార్డు సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేసి సన్మానించారు.

బోరు వాహనాన్ని సీజ్ చేసిన అటవీ అధికారులు

సారంగాపూర్, డిసెంబర్ 6: మండలంలోని మల్కాపూర్ తండా శివారులో అటవీశాఖ పరిధిలో ఓ రైతు అక్రమంగా బోరు వేస్తుండగా శుక్రవారం అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. సౌత్ రేంజ్ అటవీశాఖ అధికారిణి రాధిక, సెక్షన్ ఆఫీసర్ బాసిత్, బీట్ ఆఫీసర్ సంయుక్త సిబ్బందితో క్షేత్రస్థాయికి చేరుకుని అక్రమంగా బోరు వేయడంపై ఆరా తీశారు. అధికారులు వస్తున్నట్లు సమాచారం అందుకున్న బోరు వేయించే వ్యక్తులు అక్కడి నుంచి జారుకున్నారు. అనంతరం బోరు బండి, కేసింగ్ పైపులను అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.

బోరు వాహనం వద్ద అటవీశాఖాధికారులు

సంక్షిప్తంగా..

- **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం:** కంఠేశ్వర్, డిసెంబర్ 6 : జిల్లా కేంద్రంలోని డి-1 సెక్షన్ పవర్‌హౌస్ పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు బూరుడుగల్లీ, లైన్‌గల్లీ, బడాబజార్, గురుద్వార, గాజుల్‌పేట్, 11కేవీ రాజరాజేంద్ర ఫీడర్, 11కేవీ మాలపల్లి, బాబన్‌సాడ్ అస్మికాలనీ, శివాజీనగర్, శివాజీచౌక్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.
- **అదనపు డీసీపీ బాధ్యతల స్వీకరణ:** వినాయక్‌నగర్, డిసెంబర్ 6: నిజామాబాద్ కమిషనరేట్‌లో అదనపు డీసీపీ(అడ్మిన్)గా బస్వారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అదనపు డీసీపీగా ఇక్కడ పనిచేసిన కోటేశ్వరావు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో బస్వారెడ్డి వచ్చారు.
- **రేపు రవీంద్రభారతిలో సాహిత్య సభలు:** ఖలీల్‌వాడి, డిసెంబర్ 6 : తెలంగాణ రచయితల సంఘం స్థాపించి పదేండ్లు పూర్తయిన సందర్భంగా ఈ నెల 8న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిల్లో సాహిత్య సభలు నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ తెలిపారు. శుక్రవారం నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో సభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సుధాకర్, శ్రీనివాస్, సాయిబాబు, లింగం, ధనుంజయ్, శంకర్ పాల్గొన్నారు.
- **బాధితులకు ఫోన్ల అందజేత:** వినాయక్‌నగర్, డిసెంబర్ 6: నగరంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలువురు తమ సెల్‌ఫోన్లను పోగొట్టుకోగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 14 మొబైల్ ఫోన్ల ట్రాక్ చేసి రికవరీ చేసినట్లు ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు. వాటిని బాధితులకుశుక్రవారం వన్‌టౌన్ ఎస్సై-2 మొగులయ్య ద్వారా బాధితులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.
- **పలు మండలాల్లో వర్షం:** ధర్పల్లి, డిసెంబర్ 6: ధర్పల్లి మండలంలో శుక్రవారం రాత్రి అకాల వర్షం కురిసింది. రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇందల్వాయి మండలంలోని గన్నారం, నల్లవెల్లి గ్రామాలతోపాటు డిచ్‌పల్లి మండల కేంద్రంలో భారీ వర్షం కురిసింది.
- **సైన్స్‌ఫెయిర్‌లో కోటగిరి విద్యార్థినుల ప్రాజెక్టులు:** కోటగిరి డిసెంబర్ 6: ఇజిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న సైన్స్‌ఫెయిర్‌లో కోటగిరి కస్తూర్బా విద్యార్థినులు ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్నట్లు ప్రత్యేకాధికారిణి సవితారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ సిస్టం, గ్లోబల్ హ్యాండ్ వాష్ ప్రాజెక్ట్‌లో రెండు టీంలు ఎంపికైనట్లు పేర్కొన్నారు.
- **ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలనివినతి:** పొతంగల్, డిసెంబర్ 6 : ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని కోరుతూ మండలంలోని కొడిచర్ల గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పొతంగల్ తహసీల్దార్ ఆఫీస్, కోటగిరి పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు.
- **ఆశ యూనియన్ నూతన కమిటీ:** పొతంగల్, డిసెంబర్ 6 : పీహెచ్‌సీ ఆశ యూనియన్ నూతన కమిటీ 11 మందితో శుక్రవారం ఎన్నుకున్నట్లు ఆశ యూనియన్ గౌరవ అధ్యక్షుడు నన్నేసాబ్ తెలిపారు. అధ్యక్షురాలిగా స్వప్న, ప్రధాన కార్యదర్శిగా రేష్మా, కోశాధికారిగా ఫర్జానా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రమణి, కార్యవర్గ సభ్యురాలిగా పద్మ, సునీత, నాగమణి, మమత, అనిత, రుక్మిణి, సవితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
- **ఇందల్వాయిలో 10 నుంచి క్రీడాపోటీలు:** ఇందల్వాయి, డిసెంబర్ 6 : మండల కేంద్రంలో ఈ నెల 10 నుంచి 12 వరకు సీఎం కప్- 2024 క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ పోటీలను ఇందల్వాయి జడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు.
- **నేటి నుంచి గ్రామస్థాయి క్రీడా పోటీలు:** కంఠేశ్వర్, డిసెంబర్ 6 : సీఎం కప్ -2024 క్రీడా పోటీల్లో భాగంగా జిల్లాలో నేటి నుంచి గ్రామస్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, యోగా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి ముత్తెన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు www.cmcup2024.telangana.gov.in వెబ్‌పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

నమస్తేతెలంగాణ యంత్రాంగం, డిసెంబర్6: అంబేద్కర్ వర్ధంతిని జిల్లాలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘాలు, వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళులర్పించారు.

బోధన్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

రెంజర్లలో నివాళులర్పిస్తున్న సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై రజనీకాంత్, గ్రామస్తులు

డిచ్‌పల్లి మండల కేంద్రంలో నివాళులర్పిస్తున్న నాయకులు

టీయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో..

డొంకేశ్వర్‌లో..

అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా భీమ్ ఆర్మీ, సన్‌రైస్ దవాఖాన ఆధ్వర్యంలో 43వ డివిజన్ పాములబస్తీలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ప్రజలకు బీపీ, షుగర్, థైరాయిడ్ ఈసీజీ మొదలగు టెస్టులు చేసి వారికి మందులు అందజేశారు. - ఖలీల్‌వాడి, డిసెంబర్6

రెంజల్ మండలం కూనేపల్లిలో ..

బోధన్ మండలం పెంటకుర్దులో ..

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ఆర్మూర్‌టౌన్,డిసెంబర్6: పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల (బాలుర)కు చెందిన ఇద్దరు విద్యార్థులు హెచ్‌సీఎల్ అండర్-14 క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం లక్ష్మి నర్సయ్య శుక్రవారం తెలిపారు. నిజామాబాద్ గిరిరాజ్ కళాశాలలో నిర్వహించిన ఉమ్మడి హెచ్‌సీఎల్ జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు సాహిజన్, లక్ష్మి వివేక్ ప్రతిభ చూపారని హెచ్‌ఎం పేర్కొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థిక సాయం

ముప్కాల్, డిసెంబర్ 6: కబడ్డీ శిక్షణ పొందుతున్న ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన హేమంత్ స్వల్పంగా గాయపడ్డాడు. ఆయనకు వైద్య ఖర్చుల నిమిత్తం కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్‌రెడ్డి స్పోర్ట్ అకాడమీ తరపున రూ.5వేలను అందజేశారు. కార్యక్రమంలో స్పోర్ట్ అకాడమీ సభ్యులు నునుగొండ అంజయ్య, ఉషా క్రీడా జిల్లా అధ్యక్షుడు ఏలేటి గంగాధర్, మోతె గంగారెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సంజీవ్ థామస్, గోపీరాము, గద్దల గంగారం తదితరులు పాల్గొన్నారు.

'కల్వర్టు వెడల్పు పెంచాలి'

ఎడపల్లి, డిసెంబర్ 6: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్డుపై నిర్మిస్తున్న కల్వర్టు వెడల్పు పెంచాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. కల్వర్టు నిర్మాణ పనుల వద్దకు గ్రామస్తులు శుక్రవారం చేరుకొని అభ్యంతరాలు వ్యక్తం చేశారు. గతంలో 10 పైపుల వెడల్పుతో ఉండేదని, ఇప్పుడు ఆరు పైపులు వేసి నిర్మిస్తున్నారని మండిపడ్డారు.

గ్రామానికి స్వర్గ రథం విరాళం

స్వర్గ రథాన్ని అందజేస్తున్న దాత మోహన్

నవీపేట, డిసెంబర్ 6: యంచ వీడీసీకి అదే గ్రామానికి చెందిన దాత వంజరి మోహన్ తన తండ్రి రాజారాం, పెద్దనాన్న, చిన్ననాన్న, పెద్ద గంగారాం, చిన్న గంగారాం జ్ఞాపకార్థం స్వర్గ రథాన్ని శుక్రవారం విరాళంగా అందజేశారు. వేద భారతి పీఠం వ్యవస్థాపకుడు వేద విద్యానందగి పూజలు చేసి ప్రారంభించారు. మాజీ సర్పంచ్ లహరి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

కందకుర్తిలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

రెంజల్, డిసెంబర్6: మండలంలోని కందకుర్తి గ్రామంలో శుక్రవారం లయన్స్ క్లబ్ బోధన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని ప్రత్యేక వాహనంలో ఏర్పాటు చేశారు. 20 మందికి కంటి మోతి బిందు ఉన్నట్లు గుర్తించినట్లు డాక్టర్ సతీశ్ తెలిపారు. వారికి బోధన్ లయన్స్ క్లబ్‌లో సోమవారం కంటి ఆపరేషన్ చేస్తామని తెలిపారు. శిబిరం ఇన్‌చార్జి హన్మంతురావు, సిబ్బంది సురేశ్, అబ్బాన్ పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంక్
ఆర్మూర్ శాఖ, పీసమల్లన్న టెంపుల్ దగ్గర, ఆర్మూర్ టౌన్
అనుబంధం-6
అందజేయబడకుండా తిరిగి వచ్చినప్పుడు వార్తా పత్రికలో ప్రచురించుటకు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులోని అంశాల నమూనా
దిగువ రుణగ్రహీత/లు **దోమకొండ సంతోష్ కుమార్, తండ్రి. ప్రభాకర్ శర్మ** (రుణగ్రహీత)లు బ్యాంక్ నుండి వారు పొందిన రుణసదుపాయాల ప్రిన్సిపల్ మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు రుణాలు నిరర్థక ఆస్తులు (NPA)గా వర్గీకరించబడినవని ఇందుమూలముగా తెలియజేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద వారి చివరిగా తెలిపిన చిరునామాలకు నోటీసులు జారీ చేయబడినవి. కానీ, అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ బహిరంగ ప్రకటన విధానం ద్వారా వారికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు	ఎన్‌ఫోర్స్ చేయబడే ఆస్తుల వివరాలు/ సెక్యూర్డ్ ఆస్తుల చిరునామా	నోటీసు తేది	NPA తేది	బకాయి మొత్తం (నోటీసు తేదీ నాటికి)
1	దోమకొండ సంతోష్ కుమార్	ఫ్లాట్ నం.602, శ్రీ సాయి రెసిడెన్సీ, St. Ann's హై స్కూల్ దగ్గర, గ్రా॥ పెర్కిట్, మం॥ ఆర్మూర్, జిల్లా నిజామాబాద్.	23.10.2024	27.09.2023	రూ॥8,23,696/- ఎనిమిది లక్షల ఇరవై మూడు వేయిల ఆరువందల తొంబై ఆరు రూపాయలు మాత్రమే

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సర్వీస్ కొరకు చర్యలు చేపట్టబడినవి. ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని చెల్లించాల్సిందిగా పై రుణగ్రహీత(లు) మరియు/లేదా వారి హామీదారు(లు) (వర్తించు విధంగా)లను ఇందుమూలముగా కోరడమైనది. లేనియెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులు పూర్తయిన తర్వాత తదుపరి చర్యలు చేపట్టబడతాయి.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8) నిబంధనలు గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
తేది: 06-12-2024 సం/- శాఖ మేనేజర్,
ప్రదేశం: ఆర్మూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్, ఆర్మూర్ శాఖ

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మోర్తాడ్/ఆర్మూర్‌టౌన్, డిసెంబర్ 6: కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లిలో ఆ గ్రామానికి చెందిన 15 మందికి రూ.3లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ..ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి కృషితో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారు శంకర్, నవీన్‌గౌడ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని 10వ వార్డులో సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశామని శక్తి కేంద్ర ఇన్‌చార్జి విజయ్ ఆనంద్ తెలిపారు.

గంగస్నానానికి బయల్దేరిన పడిగెల్ ఆదిమల్లన్న

వేల్పూర్, డిసెంబర్ 6: మండలంలోని పడిగెల్ గ్రామంలో ఆదిమల్లన్న జాతరోత్సవాల సందర్భంగా శుక్రవారం గ్రామంలో విశ్వబ్రాహ్మణ కాలనీ, ప్రధాన వీధుల్లో బాజాభజంత్రీలతో ఆదిమల్లన్నకు పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం ఆదిమల్లన్న విగ్రహాన్ని గంగస్నానానికి తీసుకెళ్లారు. శనివారం మల్లన్న కల్యాణం, ఆదివారం జాతర, సోమవారం నైవేద్యాలు, నాగవెల్లి, అగ్నిగుండాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త అగ్గు దేవేందర్ తెలిపారు.

ధర్మకర్తల మండలి నియామకానికి ఉత్తర్వులు

నందిపేట్, డిసెంబర్ 6: మండలంలోని చౌడమ్మ కొండూర్ ఆలయ నూతన ధర్మకర్తల మండలిని నియమించాలని దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయరామరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈనెల 25లోగా సహాయ కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ పేరిట దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వాహనాల తనిఖీ

రెంజల్, డిసెంబర్ 6: మహారాష్ట్ర- తెలంగాణ సరిహద్దులో బోధన్ ఆర్టీవో దేవునూరి శ్రీనివాస్ శుక్రవారం పలు వాహనాలను తనిఖీలు నిర్వహించారు. వాహనాల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు.

మొరం ట్రాక్టర్ల పట్టివేత

బాల్కొండ, డిసెంబర్ 6: అనుమతులు లేకుండా మొరం రవాణా చేస్తున్న ఒక డంపర్, ఒక ట్రాక్టర్‌ను గురువారం రాత్రి ఎస్సై నరేశ్ పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం మైనింగ్ శాఖ అధికారులకు అప్పగిస్తామని ఎస్సై పేర్కొన్నారు.

ఆర్థిక సాయం ..

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్6: పట్టణంలోని జిరాయత్‌నగర్‌లో అల్విన ముస్కాన్ అనే బాలిక కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నది. ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ రూ.పది వేల ఆర్థిక సాయం బాలిక కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు శైఫ్, సడక్ ప్రమోద్, శైఫ్ సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్6: పిప్రి జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గిరిబాబు శుక్రవారం అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED
★ స్కూల్ పిల్లల బట్టలు వాషింగ్ మెషిన్‌పై ఉతికి ఇస్త్రీ చేయుటకు రజకులు కావలెను. ఉచిత వసతి, భోజన సౌకర్యం కలదు. సంప్రదించు సెల్:9440758535, 9010286434
NTZ-334432

PLOT FOR SALE
★ డిచ్‌పల్లి టు ఆర్మూర్ వెళ్లే మెయిన్ రోడ్ నుండి 50 మీటర్ల దూరంలో మార్కెట్ దగ్గర 24x76 = 202 Sq.yads. మరియు 34x27 = 102 Sq.yds. ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 9396411685, 9493984827.
NT-326605

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.